నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 17 ఫిబ్రవరి 2026
పేజీలు 12




## అరిమేనుపాడులో ప్రభుత్వ భూముల ఆక్రమణ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండలంలోని ఆరిమేను పాడు గ్రామంలో భూబకాసురులు రెచ్చిపోతున్నారు. గ్రామానికి ఆసరాగా ఉన్న 'కొత్తచెరువు' పరివాహక ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. కళ్ళ ముందే ప్రభుత్వ ఆస్తులు కబ్జా అవుతున్నా, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికు లు మండపడుతున్నారు. జెసిబిలతో చెరువు గట్టును చదును చేసి, హద్దు రాళ్లను తొల గించి సాగులోకి తెచ్చుకోవడం ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడమే కాకుండా, వర్షాలు వచ్చిన ప్పుడు గ్రామంలోకి నీరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామస్తులు పలు మార్లు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారులు పరోక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారని, అందుకే వారు నిర్భయంగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన వారే మౌనంగా ఉండ టం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ అధికారులు స్పందించి కోట్లు విలువ చేసే భూములను కాపాడాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



## శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చక్రస్నానం

శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సోమవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు.

2లో..

## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రథోత్సవం

### కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు శివనామ స్మరణల మధ్య కొనసాగింది. బొజ్జల సుధీర్ రెడ్డి, వారి ధర్మపత్న బొజ్జల రిషిత రెడ్డితో కలిసి రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

8లో







# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష

**- మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా 10.30 గంటల పాటు శ్రీవారి ఆలయం మూసివేత**

**- అదేరోజున కుమార ధార తీర్థ ముక్కోటి**



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 26 నుండి మార్చి 02వ తేదీ వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పద్మావతి అతిథి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెప్పోత్సవాలకు భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 23వ తేది తెప్పల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ట్రైల్ రన్. పుష్కరిణీలో పుష్కలంగా నీరు ఉండేలా చర్యలు. పుష్కరిణీ, తెప్పలకు ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణ. వరహా స్వామి ఆలయం, నాలుగు మాడ వీధుల్లో పందిళ్ళ ఏర్పాటు. భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు. ఫిబ్రవరి 20 నుండి మార్చి 5వ తేది వరకు పుష్కరిణీ స్నానానికి భక్తులను అనుమతించరు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో అవసరమైన సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు. పుష్కరిణీలో అందుబాటులో గజ ఈతగాళ్లు. తెప్పోత్సవాలు ప్రాశస్త్యం భక్తులకు తెలిసేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఏర్పాట్లు. తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ సోమన్నారాయణ, సువర్ణమ్మ, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుమారధార తీర్థ ముక్కోటిపై అదనపు ఈవో సమీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:** మార్చి 3న ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. చంద్ర గ్రహణం కారణంగా ఉదయం 9 గంటల పైన భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ ఉండదు. తదనుగుణంగా భక్తులు తమ ప్రణాళికలను రూపొందించుకుని తిరుమలకు రావాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి. అనంతరం అదనపు ఈవో చంద్ర గ్రహణం రోజున చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. మార్చి 3న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత. (మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 వరకు చంద్ర గ్రహణం.)వైకుంఠం క్యూ కాంప్లెక్స్, రామ్ భగీచా, సీఆర్వోల వద్ద భక్తులకు దాదాపు 40 వేల పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు. ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు. చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు. వీటితో పాటు ఆరోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్ఆర్ఐ దర్శనాలు రద్దు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ సోమన్నారాయణ, సువర్ణమ్మ, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి వేడుకలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి వేడుకలను బాస్ అధ్యక్షులు రూపేష్, గౌరవ అధ్యక్షులు సుధాకర్, డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, కార్యదర్శి కిరణ్, మాజీ అధ్యక్షులు పి జె సి బాబు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేపట్టారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకృష్ణదేవరాయల చరిత్ర గురించి కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయలు అందరివాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు అరుణ్ కుమార్, రఘునాథ్, నరేష్, శ్రీధర్, శంకరన్న, నరసింహులు, శ్యామ్, డాక్టర్ జనార్ధన్, ముని రాజా, గణేష్, లక్ష్మీపతి, అమ్ములు, వేణు, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, జగదీష్, పవన్, పుష్పాల వెంకటేశ్వర్లు, శివకుమార్, జన, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌ను కలిసిన టీడీపీ నేతలు



**ఓజిలి, మేజర్ న్యూస్:** ఓజిలి మండల నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రాజు ని సోమవారం మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, మండలంలోని రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, రైతులకు మరియు సామాన్య ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలోటీడీపీ మండల నూతన అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సురేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు, జయ చంద్ర రెడ్డి, కార్తీక్ రాజుతో , బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నెమళ్ళపూడి తేదేపా యువ నాయకులు రాజా , బట్ల కనుపూరు తెలుగుదేశం యువ నాయకులు నాగయ్య ,పాటు మరికొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ స్వామి ఆలయంలో పట్టాభి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని మన్నారు పోలూరు గ్రామం హరిజన వాడలో వెలసి ఉన్న శ్రీ కళ్యాణేశ్వర స్వామి ఆలయం లో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మన్నారు పోలూరుకి చెందిన కామెరెడ్డి పట్టాభి రెడ్డి , దంపతుల ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట పురపాలక సంఘం చైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి విచ్చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హరజన వాడలో ఉన్న కళ్యాణీశ్వర స్వామి ఆలయంలో కామిరెడ్డి, దంపతులు సహాయ సహకారాలతో సంవత్సరం 500 మందికి పైగా అన్న దానం చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. అంతే కాకుండా ఈ యొక్క ఆలయం ఇంకా అభివృద్ధి చెందాలన కోరారు. ఈ కార్యక్రమంలో కళత్తూరు శేఖర్ రెడ్డి, తేరే చంద్రయ్య, రమణయ్య, నరేష్, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ ప్రమోషన్స్‌పై వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోదనేతర సిబ్బందికి ప్రమోషన్స్ కల్పించాలని ఏపీఐఈఈఎస్ అసోసియేషన్ నేతలు కోరారు. ఈ మేరకు ఏపీఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన విద్యాసాగర్ ను ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నేతలు ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భోదనేతర సిబ్బంది ప్రమోషన్, 20 శాతం లైబ్రేరియన్ కల్పించేందుకు కృషి చేయాలని వినతి అందజేశారు. అనంతరం ఏపీఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన విద్యాసాగర్ ను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బీ.సీ.హెచ్ సుధాకర్, రాష్ట్ర నాయకులు శ్యామ్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస రాజు, శ్రీహరి బాబు, ఎన్.మురళి మోహన్, ఎం.మనోజ్ఞ కలిసి ఘనంగా సన్మానించారు. నాన్ టీచింగ్ ప్రమోషన్స్ వినతిపై ఆయన సానుకూలంగా స్పందించి కమిషనర్ కు అసోసియేషన్ తరపున కలసి వినతి అందజేస్తామని హామీ ఇచ్చారు.

## కమనీయంగా శివపార్వతుల కల్యాణోత్సవం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో వెలసి ఉన్న అరుణ గిరి క్షేత్రంలో ఉన్న శ్రీ కొండ మల్లీశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శివపార్వతులను అందంగా అలంకరించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలు తోపాటు ఇతర ప్రాంతాల నుండి మహిళలు తరలివచ్చారు. వేద పండితులచే కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. కళ్యాణోత్సవాన్ని భక్తులు తిలకించి పులకరించి పోయారు. భక్తులు శివపార్వతుల అనుగ్రహాన్ని పొందారు. కార్య నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఎంపీ, ఎమ్మెల్యే

**నాలుగు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిన ప్రజాప్రతినిధులు, తెలుగు తమ్ముళ్లు**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత ఏడాదిలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దినకర్ కుటుంబానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత జయప్రకాశ్ అండగా నిలిచారు. నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, బాధిత కుటుంబంలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే, తెలుగు తమ్ముళ్లు.. దినకర్ భార్య బిందు, పిల్లలు , కుటుంబ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు నగదును అందించి బాసటగా నిలిచారు. కష్టాలలో ఉన్న బాధితు కుటుంబానికి తోడ్పాటు అందించడంతో దినకర్ కుటుంబం సభ్యులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి సీనియర్ నేత జయప్రకాశ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్వీయూ వాతావరణాన్ని రక్షించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఆవరణలోని ఎస్సీసీ నగర్ ప్రాంతంలో గత వారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మాస్టర్ ప్లాన్లో భాగంగా జూ పార్క్ వరకు నూతన రోడ్డు పరిశీలన జరగడం బాధాకరమని ఎస్ఎఫ్ఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వీసీ టాటా నర్సింగరావును సోమవారం కలసి వర్సిటీ వాతావరణాన్ని రక్షించాలని వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్సిటీలో ఉద్యోగుల క్వార్టర్స్ మధ్యలో ప్రతిపాదిత రోడ్డు నిర్మాణం విద్యా వాతావరణానికి, విద్యార్థుల భద్రతకు, శబ్ద కాలుష్యానికి తీవ్ర హాని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడేళ్ల క్రితం ఇలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు విద్యార్థులు, ఉద్యోగులు, యూనియన్లు ఉమ్మడిగా నిరసనలు తెలిపి ప్రాజెక్టును రద్దు చేయించామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ అదే ప్రతిపాదనను ముందుకు తీసుకురావడం దురదృష్టకరమని విమర్శించారు. యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని, రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్కు బలమైన అభ్యంతరాలు తెలపాలని వైస్ ఛాన్సలర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షకార్యదర్శి పవిత్ర, అక్బర్, జిల్లా ఆఫీసు ఇన్చార్జ్ అశోక్, నేతలు అనిత, నర్సన్న, షేక్, మహేష్, తిప్పయ్య స్వామి, చరణ్, నాగరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలసిన సహకార సిబ్బంది

**గూడూరు, మేజర్‌న్యూస్:** సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ని కలసి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం ఎంఎల్ఏని కలసిన సహకార సంఘాల సిబ్బంది సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకి జీత భత్యాలు వేతన సవరణలు, పదోన్నతలు, పదవీ విరమణ తదితర సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లాలని కోరారు. ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనేని రామయ్యానాయుడు ఆద్వర్యంలో శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్‌ని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వారికి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## రంజాన్ కోసం ప్రార్ధనా మందిరాల వద్ద క్లీన్‌అండ్‌గ్రీన్

**– 19న రంజాన్ మాసం ప్రారంభం**



**గూడూరు, మేజర్‌న్యూస్:** రంజాన్ నెల ప్రారంభం అవుతున్నందున ప్రార్ధనా మంది రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ముస్లీం మత పెద్దలు పట్లణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు ఆద్వర్యంలో ఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎంఎల్ఏ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ముస్లీం మత పెద్దలు పురపాలక సంఘ కమిసనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంఎల్ఏ ఆదేశాలానుసారం ముస్లింలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టణం పరిధిలోని మసీద్ ప్రాంతాల నందు పారిశుద్ధ్య పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈనెల 19న ప్రారంభం అవుతున్న రంజాన్ నెల పూర్తిగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. శానిటేషన్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షణకు సానుకూలంగా స్పందించి పట్టణం పరిధిలోని మసీద్ ప్రాంతాలలో ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. కమిషనర్‌ను కలసిన వారిలో అబ్దుల్ రహీమ్, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి ఉత్సవాలతో తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం శ్రీ సిద్ధేశ్వర స్వామి కి మహాపూర్ణాహుతి పూజలు, కలశ ఉద్వాసనము, అభిషేకము, అలంకరణలు చేశారు. అనంతరం సిద్ద పూజ చేశారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ఈవో, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మహా శివరాత్రి పర్వదిన పురస్కరించుకుని విశేషంగా వచ్చిన భక్తులకు త్వరగా దర్శనం అయ్యేలా చూశారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటుగా, త్రాగునీరు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించారు. అంగరంగ వైభవం మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు, ఆలయ కమిటీ చైర్మన్ సోమనాథ్ రెడ్డి, ఆలయ అర్చకులు ప్రసన్న కుమార్ శర్మ, ప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంగుంది గ్రామంలో ఘనంగా కబడ్డీ పోటీలు



**కుప్పం,మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుప్పం మండల పరిధిలోని కంగుంది గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ సోమవారం ఘన విజయంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీలు ఉత్సా హభరిత వాతావరణంలో సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం, గ్రామ పెద్దలు హాజరై క్రీడాకారులను అభినందిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ప్రోత్సహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జట్లు పాల్గొనగా ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. పోటీల ఫలితాలలో భాగంగా మొదటి బహుమతిగా రూ.30,000 నగదు బహుమతిని కాళికాంబ బాయ్స్ -- కోలార్ జట్టు కైవసం చేసుకుంది. రెండో బహుమతి రూ.22,000ను 7 స్టార్ కెవి జట్టు, మూడో బహుమతి రూ.15,000 ను వానియంబాడి జట్టు, నాలుగో బహుమతి రూ.10,000ను మిన్నూరు జట్టు, ఐదో బహుమతి రూ.6,000ను వేలూరు బాయ్స్ -- వేలూరు జట్టు గెలుచుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగగా విజేత జట్టుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేశారు. రన్నరప్ జట్టుకు కూడా ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. ఇక మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని దేవాలయాల్లో సంప్రదాయ పద్ధతిలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా జరిగిన శివరాత్రి వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సోమవారం ఒక్కరోజే దాదాపు 20 వేల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

# వైభవంగా అంకాల పరమేశ్వరి మయానసేవ సేవ ఉత్సవం

**– వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**– జనసంద్రంగా మారిన చిత్తూరు నగరం**



**చిత్తూరు, ఫిబ్రవరి 16 :** నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం అంకాల పరమేశ్వరి మయానసేవ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వయానా తన కుమార్తె అంకాల పరమేశ్వరి ( సతీదేవి ), ఆమె భర్త మహాశివుని ఆహ్వానించకుండా దక్ష ప్రజాపతి దక్షుడు తమ గురువైన బృహస్పతి తో కలిసి దక్షయజ్ఞంకు పూనుకుంటాడు. ఆహ్వానం లేకపోయినా దక్షయజ్ఞంకు వెళ్లిన సతిదేవుని తన తండ్రి దక్షుడు అవమానపరుస్తాడు. దీంతో మనస్థాపానికి గురి అయిన సతీదేవి యజ్ఞ ప్రదేశంలోనే అగ్నికి ఆహుతవుతుంది. ఈ విషయాన్ని భరించలేని మహాశివుడు తన జటల ద్వారా వీరభద్రుడు, కాళికాదేవిని సృష్టిస్తాడు. వారిని దక్షయజ్ఞ ప్రదేశానికి భూత వాహనంపై పంపి దక్షుడిని సంహరిస్తారు. అనంతరం దేవతల కోరిక మేరకు దక్షుడికి మేక తలను తగిలించి మహాశివుడు ప్రాణబిక్ష పెడతాడు. ఇంతటి మహోత్తర చరిత్ర కలిగిన కార్యక్రమాన్ని చిత్తూరు నగరంలోని బెస్త కులస్తులు ప్రతి ఏడాది జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే నగరంలోని పలు ప్రాంతాల్లో మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున అంకాల పరమేశ్వరి మాయనసేవ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

**కైలాసపురంలో :** స్థానిక కైలాసపురంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సేటు, వసంత, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గణేష్, మాజీ కౌన్సిలర్ జయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అమ్మవారి తెర తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... 2015 వ సంవత్సరంలో అమ్మవారి ఆలయానికి మహా కుంభాభిషేకం చేశామన్నారు. నాటి నుంచి గత ఏడు సంవత్సరాలుగా అమ్మవారి మయాన సేవ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా 8 వ సంవత్సరము రోజైన నేడు మట్టితో తయారుచేసిన దక్షుడిని సంహరించే ఘట్టాన్ని ప్రత్యక్షంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు చిత్తూరు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అదే విధంగా స్థానిక గుర్రప్పనాయుడు వీధిలో చిత్తూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ చైర్మన్ కేయం కుమార్ ఆధ్వర్యంలో, గిరింపేట మసీదుమిట్ట, స్థానిక మున్సిపల్ కూరగాయల మార్కెట్ ప్రాంతాలలోని అంకాల పరమేశ్వరి మయానసేవ ఉత్సవాలు తోటపాలెం నీవానది వద్ద ఘనంగా జరిగాయి.



**జనసంద్రంగా మారిన చిత్తూరునగరం :** నగరంలోని పలు ప్రాంతాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న అంకాల పరమేశ్వరి మయానసేవ కార్యక్రమాన్ని తిలకించేందుకు చిత్తూరు నగరంలోనే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు చిత్తూరు నగరానికి రావడంతో నగరం జనసంద్రం గా మారింది. అయితే ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులు, చిత్తూరు ఒకటవ, రెండవ పట్టణ పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

## జేఈఈలో సత్తాచాటిన శ్రీధర్స్ అకాడమీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో ఎయిర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు సత్తాచాటారు. ఇందులో విద్యార్థులు జస్వంత్ రెడ్డి 99.07, చరిత్ 98.86, శ్రీకర్ రెడ్డి 98.56, హరిజిత్ 97.52, ధనుష్ 96.96, నిత్యశ్రీ కళ్యాణి 96.55, మంజుశ్రీ 94.62, మహ్మద్ ఇమ్రాన్ 94.39, ధరణీష్ 94.12, లక్ష్మీ శ్రీనివాస్ 93.43 పర్సెంటైల్ మార్కులు సాధించగా వీరితో పాటు 90 పర్సెంటైల్ పైన మరో 10మంది విద్యార్థులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఛైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభచూపిన విధ్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రశంసలతో ముంచెత్తారు.



## విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధం



**ఎన్ఆర్ పురం మేజర్ న్యూస్:** శ్రీరంగరాజపురం మండలం పెద్దతయ్యూరు గొల్ల ఇల్లు వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలో చోటు చేసుకున్నది. పెద్దతయ్యూరు గ్రామానికి చెందిన కోటమ్మ పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైనది వెంటనే షార్ట్ సర్క్యూట్ కు గురైన కోటమ్మ ఇల్లును స్థానికులు మంటలను అదుపు చేశారు విషయం తెలుసుకున్న రెవిన్యూ సిబ్బంది పూరి గుడిసెను పరిశీలించిన ఎమ్మార్వో లోకనాథం పెళ్లై రెవెన్యూ సిబ్బందితో సహాయక చర్యలు అందించారు ప్రభుత్వం తరపున కోటమ్మను ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్ విఆర్ఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలి

**బాలాయపల్లి, మేజర్ న్యూస్:** పని ఒత్తిడితో విలవిలలాడుతున్న వీఆర్వోలు తమ ఆవేదనను నిరసన రూపంలో వ్యక్తం చేశారు. అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు సోమవారం బాలాయపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలని సోమవారం బాలాయపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలతో వీఆర్వో సంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జే ఏ సి మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఇచ్చిన కార్యాచరణ లో భాగంగా వీఆర్వోలపై పని ఒత్తిడి పెంచడం వల్ల వీఆర్వోలకు యాక్సిడెంట్ లకు గురి కావడం కొంతమంది ఆత్మహత్యలకు పాలవడం జరుగుతుందన్నారు జనవరి 12వ తేదీ నుండి వర్క్ టు రూల్ అమలు చేయాలని రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్రవ్యాప్తంగా వర్క్ టు రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజు నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు పగలు టైం తో సంబంధం లేకుండా సెలవు రోజులు పండగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు.గ్రామ రెవెన్యూ అధికారులకు ఇబ్బందులకు గురై



అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు ప్రతి నెల ఒకటే తేదీన ఆదివారం సెలవు రోజు వస్తే ముందు రోజే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది సెలవ రోజు పనిచేసినందుకు మరుసటి రోజు సెలవు తీసుకుని లాగా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే ఇక్కడ అధికారులు రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రి పగలు సెలవు రోజుల్లో పండగ రోజుల్లో కూడా విధులు చేయమని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారని తెలిపారు గత ప్రభుత్వంలో జరిగిన రిసర్వే లో పాస్ పుస్తకాల జరిగిన తప్పులు విషయం సరిచేసి ఆ పుస్తకాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్న పంపిణీ చేయమనడం రైతులకు తప్పుడు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా సామాన్యతాధికారులు రీ సర్వే పాస్ పుస్తకాల్లో తప్పులు లేకుండా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు సర్వేలకు కావలసిన సమయం ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విన్నవించు కుంటామని తెలిపారు.

# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం






**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ గ్లోబల్ సిఎస్ఆర్ విభాగమైన ఆస్టర్ వాలంటీర్స్, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ కలిసి తిరుపతి పరిసర ప్రాంతాల్లో వైద్య సేవలు అందని వర్గాల కోసం అత్యాధునిక మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ యూనిట్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ డి.ఎస్. వెంకటేశ్వర్ తిరుపతి కలెక్టరేట్‌లో ఫ్లాగ్ ఆఫ్ చేశారు. గ్లోబల్ మొబైల్ మెడికల్ సర్వీసెస్ ఫ్లీట్‌లో ఇది 70వ యూనిట్‌గా చేరింది. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మొదటిసారిగా మొబైల్ మెడికల్‌యూనిట్ ప్రారంభం కావడం ఆనందంగా ఉంది. ఆస్టర్ వాలంటీర్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌ను అభినందిస్తున్నాను. ఇది సమాజానికి ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు. ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ ఫౌండర్ ఛైర్మన్ డా. ఆజాద్ మూపెన్ మాట్లాడుతూ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందరికీ చేరాలి ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు సేవలను వారి వద్దకే తీసుకెళ్లడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మొబైల్ యూనిట్‌లో రిజిస్ట్రేషన్, డాక్టర్ కన్సల్టేషన్, ప్రాథమిక పరీక్షలు మందుల పంపిణీ వంటి సమగ్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. డా. శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా



నిర్వహించే మెడికల్ క్యాంప్‌లో విటల్స్ చెకప్, రాండమ్ బ్లడ్ షుగర్, హీమోగ్లోబిన్, ఈసీజీ, పాప్ స్మియర్, కంటి పరీక్ష, డాక్టర్ కన్సల్టేషన్ అవసరమైన మందులు అందించబడతాయి. గ్రామీణ సేవలు అందని ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోణంకి గోవింద రావు, జాయింట్ కలెక్టర్,జి. నరసింహులు జిల్లా రెవెన్యూ అధికారి (డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్),డా. వి. బాలకృష్ణ నాయక్ డిఎం హెచ్ఓ, తిరుపతి జిల్లా, డా. సునంద కుమార్ రెడ్డి-ప్రమోటర్, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, డా. పి.ప్రతిమ, చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్), రోహన్ ఫ్రాంకో - హెడ్ సిఎస్ఆర్, ఆస్టర్ ఇండియా పాల్గొన్నారు.

### గాజులమండ్యంలో
## 160 కేవీఏ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**తిరుపతి కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:**

రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామంలోని తూర్పు వీధుల వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు నూతనంగా 160 కె.వి.ఏ త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్‌ను ఈ రోజు విజయవంతంగా చార్జ్ చేయడం జరిగింది. ఇంతకు ముందు ఈ ప్రాంతానికి నాలుగు సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతూ ఉండేది. ముఖ్యంగా వేసవి కాలంలో లోవోల్టేజ్ సమస్యలు తరచుగా ఎదురవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ.8,80,000 అంచనా వ్యయంతో 160 కె.వి.ఏ త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయబడింది. ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ద్వారా తూర్పు వీధుల పరిధిలోని వినియోగదారులకు స్థిరమైన వోల్టేజ్‌తో మెరుగైన విద్యుత్ సేవలు అందనున్నాయి. ఈ కార్యక్రమంలో మునిచంద్రారెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రమేష్‌బాబు, అసిస్టెంట్ ఇంజనీర్, మల్లికార్జున, లైన్‌మాన్ గంగాధరం లైన్ ఇన్స్పెక్టర్ మహేంద్రన్‌తో పాటు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జేసీ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అర్జీదారుల పిర్యాదులను నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డిఆర్ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ అనుపమ చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదిక అర్జీలపరిష్కారం నాణ్యతగా ఉండాలని అయాశాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థ పీజీఆర్ఎస్‌కు 25 వినతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలకసంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 25 వినతులువచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 6మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ కమిషనర్‌ను కోరారు. కొరమేను గుంటలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రైల్వే కాలనీలో గాంధీ, భగత్‌సింగ్ విగ్రహాలను నిచ్చెన ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు ఎక్కువగా కడుతున్నారు చర్యలు తీసుకోవాలని, ఎస్వీయు ఫ్లైఓవర్ దిగిన తరువాత ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని, దండి మార్చ్ వంటిది ఏర్పాటు చేయాలని, శివజ్యోతినగర్‌లో అనధికారిక నిర్మానాలపై చర్యలు తీసుకోవాలని, మంచినీళ్ళకుంట వద్ద కర్మక్రియల భవనం మైంటైన్ చేయాలని, గొల్లవాణి గుంట గంగమ్మ గుడి వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, భవానీనగర్‌లో యూడీఎస్ పైప్‌లైన్ మరమ్మత్తు చేయాలని, నేతాజీరోడ్డులో సెట్‌బ్యాక్ లేకుండా చేస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్.టి.వి.నగర్ భజన గుడి వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, హాతీరాంజీ మఠంకు చెందిన గాంధీ రోడ్డు, పూల మఠం వీధుల్లోని దుకాణదారులు రోడ్లపైకి వచ్చి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు చర్యలు తీసు కోవాలని, కోర్లగుంట మారుతీనగర్ మీసేవ వద్ద కాలువలు పూడిపోయాయి శుభ్రం చేయించాలని కోరారు. ఆయావిభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



# 18న మే నెల దర్శన కోటా విడుదల

**తిరుమల, మేజర్‌న్యూస్:** 2026 మే నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. **21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల...** కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదల శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 27న శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటా విడుదల ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటాను 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# పురుషామృగ వాహనంపై సోమస్కందమూర్తి





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజైన సోమవారం ఉదయం కామాక్షి సమేత సోమస్కంద మూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిఓచారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.





# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 443 అర్జీలు**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, రోజ్మాండ్‌లతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.





## దేవస్థానం క్యూలైన్‌లలో మహిళ చనిపోవడం అవాస్తవం.. ఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి రోజు మధ్యాహ్నం 1.36 ని. సమయంలో గుర్తు తెలియని ఒక మహిళ మరణించిన విషయంపై కొన్ని సామాజిక మాధ్యమాలలో వార్తా పత్రికలలో వచ్చిన అసత్య వార్తను ఖండిస్తూనట్లు ఈవో టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒక మహిళ దేవస్థానం ఆవరణలో మరణించిన విషయమై కొన్ని సామాజిక మాధ్యమాలలో, వార్తా పత్రికలలో అసత్య ప్రచారములు చేస్తూ వార్తలు ప్రచురించుట జరిగింది. ఈ విషయమై వాస్తవ విషయములు తెలియజేస్తున్నాము. 15 వ తేదీ మధ్యాహ్నం గం.1.00 సమయంలో ఎవరో గుర్తు తెలియని మహిళ దేవాలయం వెలుపల ఉన్న రాజగోపురం వద్ద అస్వస్థకు గురై స్పృహ తప్పి పడిఉండటాని గమనించి ఒక భక్తుడు దేవస్థానం నిబ్బందికి తెలియజేశారు. దేవస్థానం సిబ్బంది ఈ విషయం తెలిసిన వెంటనే రాజగోపురం వద్దే ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు సిబ్బందికి ఈ సమాచారం తెలిపారు. వారిని అక్కడికి పంపించి, సదరు మహిళకు ప్రదమ చికిత్సలో భాగంగా సిపిఆర్ చేసి, అప్పటికప్పుడు ఆ మహిళను 108 అంబ్యులెన్స్‌లో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఆ మహిళను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి డాక్టరు పరిశీలించి, వారు మరణించినట్లు దృవీకరించారు. మహిళ ఎవరు అని విచారించగా, వారి పేరు కన్నెబోయిన మనెమ్మ, భర్త. రాజేంద్ర, చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లాకు చెందినవారని తెలిసినది. సదరు మహిళ దేవాలయంనకు వెలుపల ఉన్న రాజగోపురం వద్ద అస్వస్థకు గురై స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. ఈ విషయమై సామాజిక మాధ్యమాలలో వార్తా పత్రికలలో సదరు మహిళ గంటలు కొద్ది క్యూ లైన్లలో వేచి ఉండటం వలన మరణించినట్లు వచ్చిన వార్తలు పూర్తి అవాస్తం అని ఈవో తెలిపారు.

మహా శివరాత్రి రోజున శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్ధమై ఈ దేవస్థానంనకు వచ్చిన. భక్తులకు ఉదయం గం.1.30 ని. నుండి దర్శనంనకు అనుమతించటం జరిగినది. ముఖ్యంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తూ, వారికి క్యూ లైన్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, మజ్జిగ, బిస్కెట్లు, చిన్న పిల్లలకు పాలను అందించుట జరిగినది. ఉచిత దర్శనం క్యూ లైన్లో వచ్చిన ప్రతి ఒక్క సామాన్య భక్తునికి తక్కువ సమయంలో సుమారుగా 30 నిమిషములలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించుట జరిగినది. క్యూ లైన్లో ఉన్న భక్తులు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా దేవస్థానం నిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించుట జరిగినది. మహా శివరాత్రి రోజున ఎప్పుడూ లేని విధముగా 1,20,000 మందికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కల్పించడం జరిగింది అని తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో నారాయణ ప్రభంజనం

**జాతీయ స్థాయిలో నారాయణ విద్యార్థి టాపర్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్టీఏ ఆధ్వర్యంలో గత నెల 21 నుంచి 29వ తేదీ వరకు జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఇందులో నారాయణ విద్యాసంస్థలు మరో మారు ప్రభంజనాన్ని సృష్టించాయి. ఫలితాలలోతిరుపతి ఎమ్మార్‌పల్లిలోని నారాయణఐఐటీ అకాడమికీచెందిన విద్యార్థి ఎన్. మహిత్ జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి 100 పర్సెంటైల్ మార్కులు సాధించాడు. నారాయణ కళాశాల ల డీజీఎం కొండలరావు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా విజయం నారాయణాదేనని మరో మారు నిరూపితమైందన్నారు. తమ విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. వీరితో పాటు పదుల సంఖ్యలో విద్యార్థులు 98 పర్సెంటైల్కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థిని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందనలతో ముంచెత్తారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ నారాయణ ఐఐటీ అకాడమీలో నాణ్యమైన విద్యను అందించడంతోనే మా అబ్బాయి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందారని తెలిపారు.






## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు అస్వస్థత

**డ్రైవర్ సమయస్ఫూర్తితో 60 మంది ప్రయాణికులకు తప్పిన ప్రమాదం**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో సోమవారం సాయంత్రం పలమనేరు నుండి మదనపల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు పుంగనూరు ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం సమీపంలో వెళ్తుండగా ఆర్టీసీ డ్రైవర్ అస్వస్థతకు గురై బస్సును ప్రక్కన ఆపేసి డ్రైవర్ సీట్ లోనే పక్కకు వాలిపోయారని ప్రయాణికులు తెలిపారు. ఆ బస్సులో దాదాపుగా 60 మంది వరకు ప్రయాణిస్తున్నామని, డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు పక్కకు ఆపి ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా చేశారని, ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారని, డ్రైవర్ సమయస్ఫూర్తిగా అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.






## రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2026-27 బడ్జెట్

**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఉందని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆశాభావం వ్యక్తం చేశారు. నాయుడుపేటలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఆమె మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం 3.32 లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది గత ప్రభుత్వ (2019-24) బడ్జెట్ (2.79 లక్షల కోట్లు) కంటే ఎంతో మెరుగైనదని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ రూపొందించబడిందని కొనియాడారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాలు, 'తల్లికి వందనం' వంటి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పాఠశాల విద్యాశాఖకు 32,308 కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి 19,306కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలు...** పంచాయతీరాజ్, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, తమ నియోజకవర్గానికి కూడా 9 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. రాష్ట్రానికి గూగుల్ వంటి పెద్ద కంపెనీలను తీసుకువచ్చి, సంపద సృష్టించడం ద్వారా నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ మరియు పయ్యావుల కేశవ్ ప్రభుత్వంపై ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తూ, 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని విజయశ్రీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకట రమణారెడ్డి, కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, కుందాం సొసైటీ అధ్యక్షులు పురుషోత్తం రాజు, దార్ల రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని కోనేటి వద్ద వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు సోమవారం స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవం సాయంత్రం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు సాగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆచార్య ఎం.విద్యావతి, డా.శోభారాణి తుంగా పిలుపుని చ్చారు. మహిళ విశ్వవిద్యాలయంలోని వుమెన్ బయోటెక్ ఇన్క్యుబేషన్ ఫెసిలిటీ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉన్నత శిక్షా అభియాన్ పీఎం ఉషా మీరు 31లో భాగంగా సోమవారం బాలాజీ కాలనీలోని పద్మావతి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థు లకు విజ్ఞాన సాంకేతిక ఇంజనీరింగ్ గణితశాస్త్రం శిక్షణ పరయోగ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 22 నుంచి డిసెంబర్ 25 వరకు ఫేస్ వన్, 16 నుంచి ఫిబ్రవరి 20 వరకు పేస్ 2, పది రోజులు పాటు శాస్త్రీయ నైపుణ్యాల అభివృద్ధి పరిశోధనాలు అలవర్చుకోవాల్సిన విధివిధానాలపై శిక్షణ అదించారు. వారు మాట్లాడుతూ యువి విజిబుల్ స్పెక్ట్రో ఫోటో మీటర్, నానోడ్రోప్, సెంట్రీఫ్యూజ్, పీహెచ్ మీటర్, రోటా ఏవోపోరేటర్, ప్రాథమిక రసాయన శాస్త్ర ప్రయోగాలు ప్రత్యేకంగా చూపిస్తూ అవి ఎలా పనిచేస్తాయో వాటి పని తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఏ.అమల శిక్షణ ఇచ్చారు.

## 160 కె.వి.ఏ త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** తూర్పు వీధుల వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు నూతనంగా 160 కె.వి.ఏ త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు. సోమవారం రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామంలో నాలుగు సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతూ నేపథ్యంలో వేసవి కాలంలో లో వోల్టేజ్ సమస్యలు తరచుగా ఎదురవడంతో వినియోగదారులు ఇబ్బందులు ముందుగానే గ్రహించి సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపి నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ. ₹8,80,000/- అంచనా వ్యయంతో 160 కె.వి.ఏ త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్‌లి ఏర్పాటు చేయబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టీడీపీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి లైన్ మాన్ గంగాధరం లైన్ ఇన్స్పెక్టర్ మహేంద్రన్ పాటు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మండలంలోని కోగిలేరు సమీపంలో వెలసిన శ్రీ జలకం టేశ్వర స్వామి ఆలయం, వీర పల్లె సమీ పంలో వెలసిన శ్రీ యోగ నందీశ్వరా లయం, బొమ్మరాజు పల్లి లో వెలిసిన పుస్తకాల భైరవి భైరవ సమేత ఆలయంలో శివరాత్రి పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోగిలేరు ఆలయం వద్ద స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. రాత్రి వేళలో కోలాటం లు, నృత్య సంగీత విభావరి, వీధి నాటకం నిర్వహించారు. భక్తులకు అన్నదాన ం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు తెలిపారు.

## ఎస్ఐ శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) శ్రీకాంత్ ని సోమవారం మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని విన్నవించారు. సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్ఐ శ్రీకాంత్ స్పందిస్తూ, మండలంలో చట్టబద్ధమైన పాలన కొనసాగేలా చూస్తామని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ మండల నూతన అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సురేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు, జయ చంద్ర రెడ్డి, కార్తీక్ రాజుతో , బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నెమళ్ళపూడి తేదేపా యువ నాయకులు రాజా , బట్ల కనుపూరు తెలుగుదేశం యువ నాయకులు నాగయ్య ,పాటు మరికొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయ పాలక మండలిలో స్థానం దక్కడం ఆనందంగా ఉంది

### -తిరుపతి ఎమ్మెల్యేకి రుణపడి ఉంటాం
### -ఆవులపాటి బుజ్జిబాబు





**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుపతిలోని దేవాదాయ శాఖ పాలకమండలిలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం,తాళ్లపాక పెద్ద గంగమ్మ గుడి పాలక మండలి సభ్యుడిగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయినటువంటి ఆవులపాటి బుజ్జిబాబు అనే తనను, ఒకొత్త వీధిలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా సిబ్యాల సుధాకర్ బాబును నియమించడం ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు తెలిపారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జనసేన పార్టీ కోసం తాము చేస్తున్న కృషిని గుర్తించి, తమకు సముచిత స్థానం కల్పించిన జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు రాజారెడ్డి లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.అదేవిధంగా తిరుపతి జిల్లాలోని నాయి బ్రాహ్మణులకు కూడా జనసేన పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల మంది నాయి బ్రాహ్మణులను జనసేన పార్టీలో సభ్యులుగా చేర్చడానికి ఈనెల 26వ తేదీన తిరుపతి నుండి శ్రీకారం చుదుతున్నామన్నారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులకు కార్పొరేటర్లుగా అవకాశం కల్పించాలన్నారు.అలాగే 2029 ఎన్నికల్లో తిరుపతి జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని కోరారు. నాయి బ్రాహ్మణుల లోని సంగీత వైద్య కళాకారులు, సెలూన్ షాపుల్లో పనిచేస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం నుండి కార్పొరేషన్ ద్వారా 10 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలను అందజేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యుడిగా జనసేన పార్టీ నుంచి ఒకరికి అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షుడు జయకుమార్,ఎల్లయ్య,మల్లికార్జున, మోహన్,వెంకీ,పవన్ కుమార్,బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలని పాలచ్చురు గ్రామస్తుల విజ్ఞప్తి

### – పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి హామీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏపీఐఐసి కోసం భూసేకరణ సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పాలచ్చురు గ్రామస్తులు సోమవారం తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పెళ్లకూరు మండలం పాలచ్చురు గ్రామ పరిధిలో గల తమ భూములను 2007 సంవత్సరంలో ఏపీఐఐసికి అప్పగించామని, ఆ సమయంలో అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ తమకు 0.25 సెంట్ల గృహస్థలం మరియు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు వివరించారు. అయితే ఇంతకాలం గడిచినా ఆ హామీలు అమలు కాలేదని, తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు ఎంపీకి మొరపెట్టుకున్నారు. గ్రామస్తుల సమస్యలను సావధానంగా విన్న ఎంపీ గురుమూర్తి, సంబంధిత అధికారులతో ఈ విషయాన్ని చర్చించి హామీల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయనగర సామ్రాజ్య చక్రవర్తి తెలుగు భాషకు వన్నెతెచ్చిన కవి సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు 555వ జయంతి రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రంగస్థలం కార్యాలయంలో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, మిమిక్రి ఆర్టిస్ట్ శాంబోల హరినాథ్ కు శ్రీకృష్ణదేవరాయలు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కే ఎన్ రాజా, పురోహితుడు సురేష్ స్వామి, తొండమనాటి సుబ్రహ్మణ్యం, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## కుట్టి స్టడీ సర్కిల్ నిర్వాహకులకు డాక్టరేట్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్ర మైన చిత్తూరులో పదహారు సంవత్సరాలుగా ఉత్తమ విద్యాసేవలందిస్తూ, నిరుద్యోగులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిన కుట్టి స్టడీ సర్కిల్ నిర్వాహకులు చైర్మన్ రామకృష్ణయ్య, డైరెక్టర్ పవన కుమారీ లకు తమిళనాడుకు చెందిన అంతర్జా తీయ సంస్థ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. పేద, మధ్య తరగతి అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ సత్కారం అందుకున్నారు.

## జిల్లా గ్రంథాలయన్ని చైర్మన్ ఆకస్మిక తనిఖీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని గ్రంథాలయాలను చైర్మన్ రెడ్డి వారి గురు వారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య సర్కిల్ లోని గ్రంథాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకులతో పరిచయ వేదికను నిర్వహించారు. గ్రంథాలయానికి ఉచిత వైఫై సౌకర్యాన్ని కల్పించాలని చైర్మన్ ను పాఠకులు కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పోటీ పరీక్షలకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలను కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సంప్రదించి గ్రంథాలయాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చెస్ వస్తువులకు బడ్జెట్ కేటాయింపులకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి శివప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ గోపిచంద్, పాఠకులు పాల్గొన్నారు.

## వినీలకి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని ఎస్.వినీలకి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ సంత్ రాణి, ప్రొఫెసర్ కె.స్వాతి మార్గదర్శ కత్వంతో "ఫార్మకోలాజికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఫైటో కెమికల్స్ ఆన్ న్యూరోపతి ఇన్ఫ్యూస్డ్ బై వేరియస్ అనిమల్ మోడల్స్" అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఎస్ వినీలకి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## షార్ రోడ్డుపై కొత్త పైప్ కల్వర్టు ఏర్పాటు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని షార్ బస్టాండ్ సమీపంలో షార్ రోడ్డుపై ఉన్న పైప్ కల్వర్టుకు ఏర్పడిన గుంతల పై ఫిర్యాదులు అందిన కేపద్యంలో షార్ అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా మారిన పాత కల్వర్టును ఏర్పాటు చేశారు. దీంతో ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనాలకు ఎటువంటి అసౌకర్యం ప్రమాదాలు జరిగే పరిస్థితి లేకుండ షార్ అధికారులు చర్యలు చేపట్టారు.





'ఈ రోడ్డు మార్గాన షార్ ఉద్యోగులు, స్థానికులు, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే 108, అంబులెన్సు, వాహనాలకు అంతరాయం లేకుండ చేశారు, అధికారులు తీసుకున్న చర్యలపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

## స్వచ్ఛ సేవకుల సేవలు అమోఘం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పల్లె ప్రగతికి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమం ఎల్లసిరిలో సత్ఫలితాలను ఇస్తోంది.స్వచ్ఛ సేవకులు క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. స్థానికుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి,పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. తడి, పొడి చెత్తను సేకరించి డంప్‌యార్డులకు తరలిస్తున్నారు.నిత్యం చెత్తను సేకరిస్తూ కాలనీలను అందంగా ఉంచేందుకు దోహదపడుతున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ స్వచ్ఛత కోసం అలుపెరగకుండా పనిచేస్తున్నారు. అరకొర జీతాలతో అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు సకాలంలో జీతాలందించి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోల నిరసన

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు తహసి ల్దార్ కార్యాలయం ఎదుట విఆర్వోలు సోమ వారం నిరసన వ్యక్తం చేశారు.పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోలు డిమాండ్ చేసి తహ సీల్దార్ రామయ్యకు వినతిపత్రం అందజేశా రు. ఇతర శాఖల పని భారం నుండి రెవిన్యూ అధికారులకు మినహాయింపు,ఆయా శాఖల నుండి ఒత్తిడి తగ్గించి,సర్వేలు,ఇతర ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు హాజరు ఇవ్వాలని,పనిచేసే చోటే హాజరు వెసులుబాటు కల్పించి,వీఆర్వోలపై జరుగుతున్న దాడులను అరికట్టి, దోషులపై చట్టపరమైన పటిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.వీఆర్వోలకు భరోసా కల్పిస్తూ ప్రమోషన్లను సైతం వెంటనే కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.



## గ్రామ రెవెన్యూ అధికారుల ఆందోళన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారంపై ప్రభ/త్వం చిత్త శుద్ధితో వ్యవహరించాలని ఆందోళన నిర్వహించారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన అనంతరం డిప్యూటీ తహసిల్దారకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఆర్ఓల సంఘం డివిజన్ అధ్యక్షులు గిద్దలూరు రమణయ్య మాట్లాడుతూ విఆర్ఓలకు ఇతర శాఖల పనులు నుండి మినహాయింపు కలిగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ శాఖల ఒత్తిడి లేకుండా చూడాలని జిఎస్‌డబ్ల్యూఎస్‌లో కాకుండా ఎపిఎఫ్ఆర్ఎస్‌లో అటెండెన్స్ వేసేలా మినహాయింపు కలిగించాలని, సర్వేలకు కోర్టులకు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరైనప్పుడు అటెండెన్స్ ఎక్కడ హాజరైతే అక్కడ వేసేలా వెసులుబాటు కలిగించాలని కోరారు. దీనికతోడు ఇటీవల కాలంలో జరుగుతున్న తమపై జరుగుతున్న దాడులను అరికట్టి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భరోసా కలిగించే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు. గ్రామ రెవెన్యూ అధికారుల ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ, విఆర్ఓలు బూతాటి శీనయ్య, ఉదయ్, ఐ శ్రీనివాసులు, కిరణ్మయ్, సిబ్బంది పాల్గొన్నారు.



## శివరాత్రి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లింగవరం గ్రామంలోని వ్యాగ్రేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన శివరాత్రి సంబరాల్లో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పది గంటలకు ఆలయం దర్శనానికి వచ్చిన ఎంఎల్ఏకి ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగవరం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన స్వర్గీయ యరటపల్లి జానకిరామిరెడ్డి లేని లోటు తీరనిది అన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకుని ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు ఆయన మృతికి కొద్ది సేపు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, తమ్మినపట్నం కోదండ రామాలయం ఛైర్మెన్ కోట సతీష్‌యాదవ్, పూజారి సుబ్రహ్మణ్యం, సతీష్‌రెడ్డి, యశ్వంత్, మూగ శంకరయ్య, రామయ్య, కుమార్‌యాదవ్, జాకీర్, మేగనూరు వెంకటకృష్ణయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## సర్వరోగ నివారణకు దిక్సూచి యోగా : శ్రీకృష్ణాశ్రమ దక్షణామూర్తి పీఠం పీఠాధీశులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో మానవుడు ఉరుకులు పరుగులు జీవితంలో ఆరోగ్యాన్ని పట్టించుకునే తీరిక లేక అనారోగ్యం పాలవుతున్నారని, సర్వరోగ నివారణకు యోగాసనాలు దిక్సూచి అని శ్రీకృష్ణాశ్రమ దక్షణామూర్తి పీఠం పీఠాధీశులు స్వామి సదానంద మహారాజ్ వెల్లడించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత సంస్కృత వర్సిటీల ప్రాయోగిక యోగ పోటీల సంఘం 2026 సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కాగా విశిష్టతిథిగా పూర్వ విసి ప్రొ.హరేకృష్ణ శతపథి, వర్సిటీ విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి యోగా యోగా సంఘమన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయిలో యోగాసన పోటీలు నిర్వహించటం యోగశాస్త్ర జ్ఞాన భోదనకు చక్కటి ప్రచార వేదిక అన్నారు. యోగ శాస్త్రం ద్వారా మానవుడు ఇంద్రియ నిగ్రహాన్ని పొంది స్వస్థమైన శరీరాన్ని పొందుతారన్నారు. యోగాతో శారీరిక మానసిక ఏకాగ్రతను పొంది లక్ష్యసాధన వైపు ముందుకు తీసుకెళ్లే గొప్ప సాధనమని చెప్పారు. యోగశాస్త్ర జ్ఞానం ద్వారా ఆధ్యాత్మిక తత్వాన్ని పొంది పరమ పురుషార్థమైన మోక్ష ప్రాప్తి పొందడమే యోగ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. యోగ శాస్త్ర అధ్యయనాన్ని యోగ విభాగం ద్వారా సాంప్రదాయ పద్ధతిలో అధ్యయన, అధ్యాపనం చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో యోగాశాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచి ప్రతిభను వెలికితీసేందుకు జాతీయ స్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరిందన్నారు. పోటీలలో 14 సంస్కృత వర్సిటీల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకట నారాయణరావు, డీన్ రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ విష్ణుభట్టాచార్యులు, ప్రొఫెసర్ దక్షిణమూర్తి శర్మ, రంగనాథన్, అధ్యాపకులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ తపన్ కుమార్ గడై, విద్యార్థులు పాల్గొన్నారు.




## 'డయల్ యువర్ సిఎండి'కి 51 వినతులు : ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 51 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి' కార్యక్రమం జరిగింది.ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్లు,లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్సా ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ స్తంభాల మార్పు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా 51 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి) కె.గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి జె. రమణా దేవి,ఆర్.పద్మ,యం.మురళీ కుమార్,యం.కృష్ణారెడ్డి, సిహెచ్ రామచంద్ర రావు,కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు విజయన్,చక్రపాణి, సురేంద్రరావు,భాస్కర్ రెడ్డి,జగదీష్, లత తదితరులు పాల్గొన్నారు.





## విశ్వామ్ ఎడ్యూటెక్ పరీక్షల్లో హయగ్రీవ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు లోని హయగ్రీవ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశ్వామ్ ఎడ్యూటెక్ నిర్వహించిన జిల్లా రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. విశ్వామ్ ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పరీక్షల్లో 1వ తరగతి షేక్ హుమైరా, 2వ తరగతి ఎస్.ఎల్. దృతి, జాతీయ స్థాయికి 3వ తరగతి ఎస్. భూషణ్, 4వ తరగతి ఎస్. దీక్షిత ఉత్తమ ఫలితాలు సాధించారు. వేదిక్ మ్యాథ్స్ విభాగంలో 8వ తరగతి ఎస్. మొహమ్మద్ అఫ్నాన్, 9వ తరగతి వి. యజ్ఞేశ్వర్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 14 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో షేక్ హుమైరా 'స్టార్ జూనియర్ లెవల్-×', ఎస్.ఎల్. దృతి 'స్టార్ జూనియర్ లెవల్-×××', జాతీయ స్థాయి కి ఎస్. భూషణ్ 'రైజింగ్ స్టార్' 'అబాకస్ బెస్ట్ పర్ఫార్మర్' బిరుదులు అందుకున్నారు. 4వ తరగతి ఎస్. దీక్షిత జాతీయ స్థాయి పరీక్షకు ఎంపికయ్యారు. వేదిక్ మ్యాథ్స్‌లో ఎస్. మొహమ్మద్ అఫ్నాన్, వి. యజ్ఞేశ్వర్ 'రైజింగ్ స్టార్'గా నిలిచారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రవిచంద్ర, ప్రధానోపాధ్యాయురాలు కె. రాణి, ఉపాధ్యాయులు అల్తాఫ్, గీత,, లక్ష్మి,ఆశ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించాలని ఆశిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



## వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలని .. నిరసన

**– పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోల డిమాండ్**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో వీఆర్వో సంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసి, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఇచ్చిన కార్యాచరణ లో భాగంగావీఆర్వోలపై పని ఒత్తిడి పెంచడం వల్ల వీఆర్వోలకు యాక్సిడెంట్‌లకు గురి కావడం కొంతమంది ఆత్మహత్యలకు పాలవడం జరుగుతుందన్నారు జనవరి 12వ తేదీ నుండి వర్క్ టు రూల్ అమలు చేయాలని రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్రవ్యాప్తంగా వర్క్‌టు రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజు నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు పగలు టైంతో సంబంధం లేకుండా సెలవు రోజులు పండగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు ఇబ్బందులకు గురై అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు ప్రతి నెల ఒకటే తేదీన ఆదివారం సెలవు రోజు వస్తే ముందు రోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. సెలవ రోజు పనిచేసినందుకు మరుసటి రోజు సెలవు తీసుకుని లాగా సీఎం చెబుతూ ఉంటే ఇక్కడ అధికారులు రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రి పగలు సెలవు రోజుల్లో పండగ రోజుల్లో కూడా విధులు చేయమని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారు. గత ప్రభుత్వం లో జరిగిన రిసర్వే లో పాస్ పుస్తకాల జరిగిన తప్పులు విషయం సరిచేసి ఆ పుస్తకాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్న పంపిణీ చేయమనడం రైతులకు తప్పుడు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా సామాన్యతాధికారులు రీ సర్వే పాస్ పుస్తకాల్లో తప్పులు లేకుండా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు సర్వేలకు కావలసిన సమయం ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విన్నవించు కుంటామని తెలిపారు.

# శాస్త్రోక్తంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి చక్రస్నానం

**ముగిసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సోమవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. అంతకుముందు ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9నుండి 9.55గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణవేంకటేశ్వస్వామివారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.55 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ బాలాజీ రంగాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఉపనిషత్తులు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి





పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

**లోకం క్షేమార్థం...** తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై -లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖశాంతులతో ఉండడానికి-చక్రస్నానం నిర్వహించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకుంటారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు.

**బ్రహ్మోత్సవాల విశేషాలు...** ఆలయంలోని పోటులో వంశీ స్వామి, శేషస్వామి ఆధ్వర్యంలో రోజుకు దాదాపు 20 వేల మంది భక్తులకు పది రకాల ప్రసాదాలు తయారుచేసి పంపిణీ చేశారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి పర్వదినాలలో 25 వేల నుండి 30 వేల మందికి ప్రసాదాలు అందించారు. ప్రజాసంబంధాల విభాగం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల విశేషాలను మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అందజేశారు. రోజుకు 100మంది చొప్పున శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వెయ్యి మందికి, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 1500మందికి వైద్యసేవలందించారు. ఉచితంగా మందులుపంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల్లో సరాసరి రోజుకు 7 వేల పైచిలుకు భక్తులకు టిటిడి, దాతల సహకారంతో ప్రతిరోజూ అన్నప్రసాదా లు అందించారు. గరుడసేవ రోజు విరివిగా పంపిణీ చేశారు. ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొమ్మిదిరోజులకు గాను 9టన్నుల పుష్పాలు, 50వేలు కట్‌ఫ్లవర్స్ వినియోగించారు. 60మంది సిబ్బంది నిరంతరాయంగా సేవలందించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాసమంగాపురం ఆలయవెలుపల, లోపుల, పరిసర ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లలో ఆకట్టుకునేలా రంగురంగుల ఎల్‌ఈడి విద్యుత్ దీపాలు, భక్తి భావాన్ని పెంచేలా లైటింగ్ డిజైన్లు, భక్తులకు ఆహ్వానం పలికేలా అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రతి రోజూ 75మంది పారిశుద్ధ్య కార్మికులతో ఆలయం, పోటు, ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి ప్రత్యేక దినాలలో 25 మంది అదనపు సిబ్బంది సేవలందించారు. టిటిడి సెక్యూరిటీ, పోలీస్ విభాగం, ఇతర శాఖలు విశేషంగా సేవలు అందించారు.

# నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవనరాజ విగ్నేశ్వర స్వామి ఆలయంలో శ్రీవిశాలాక్షి సమేత



విశ్వనాథస్వామి వారి కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా చివరి రోజు సోమవారం అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవ పక్రియలు ఆలయ ప్రత్యేక రుత్వికులు తిరుపతి త్యాగరాజు గురుకుల్ స్వామి బృందం కల్యాణోత్సవ క్రతువులను నిర్వహించారు. ఇందులో భాగంగా వివాహ మండపం వద్ద పార్వతీ, పరమేశ్వరులకు పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించారు. శ్రీ విశాలాక్షి సమేత విశ్వనాథ స్వామి వారి ఉత్సవ మూర్తులను సత్యవేడులో పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోనే భక్తజనులు స్వామివారికి కర్పూర హారతి ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అంతకుమునుపు ఆలయంలో ఉదయం ఐదున్నర గంటల నుంచి ఎనిమిది గంటలకు మూల విరాట్ విశ్వనాథ స్వామి వారికి ఆలయ అర్చకులు అయ్యప్ప మహా రుద్రాభిషేకం, అలంకరణ, విశేష పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, ఎంపిటిసి బాలసుందరం రెడ్డి,అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు సుధాకర్ రెడ్డి, కృష్ణవేణి, సోము, శేఖర్ రాజు, శ్వేత, రాధిక, మునస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా అన్నదానం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా సోమవారం రథోత్సవంలో భాగంగా భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చంద్రప్ప భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా భారతీయ జీవన పరివర్తనం చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించినట్లు తెలిపారు. వేల సంవత్సరాలుగా భారతదేశం సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ, ప్రపంచానికి మార్గదర్శకంగా గురు స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. విదేశీ పరిపాలన కాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు కొంత మేరకు దెబ్బతిన్నాయని, ప్రజలు ఇతర సంస్కృతుల ప్రభావంలోకి వెళ్లారని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం మళ్లీ భారతీయ సంప్రదాయాలు, ధర్మం, సంస్కృతి పునరుజ్జీవనం పొందుతున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, విజ్ఞానం, సంస్కృతి, సాహసం, ఆధ్యాత్మికత వంటి అన్ని రంగాల్లో భారతదేశం మళ్లీ ప్రపంచానికి గురువుగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సనాతన ధర్మ విలువలను కాపాడుకుంటూ, యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తూ, భవిష్యత్తు లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని చంద్రప్ప వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంద్రిగ ఉమా, ప్రమీలమ్మ, పిల్లారీ బత్తినయ్య, మ్యాగీ



క్లారా, తరుణ్, జస్వంత్, ప్రియాంక పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడ వీధులలో పలు సంఘాలు, కుల సంఘాలు, యు టి ఎఫ్, ఎస్ టి యు, శ్రీకాళహస్తి సుజుకి షోరూం అధినేత రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైయస్సార్ పార్టీ నాయకులు జి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,





# వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రథోత్సవం

**రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు శివనామ స్మరణల మధ్య కొనసాగింది. బొజ్జల సుధీర్ రెడ్డి, వారి ధర్మపత్ని బొజ్జల రిషిత రెడ్డి తో కలిసి రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేయడం జరిగింది. వాయులింగేశ్వరుని కృపా కటాక్షాలు ప్రజలందరుపై మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# 2026-27 వార్షిక బడ్జెట్ ఏపీ సీఎం చంద్రబాబు

# దూర దృష్టికి నిదర్శనంగా నిలుస్తోంది



**అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించనుంది**

**ఏపి ఆర్థిక వ్యవస్థకు మూలస్థంబంలా నిలవనుంది**

**సామాన్య ప్రజల ఆశలను నెరవేర్చే బడ్జెట్**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు షఘ్మగం రెడ్డి, కార్యదర్శి సునీల్ చౌదరి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్.** రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేసు ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టికి నిదర్శనంగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పష్టం చేశారు. నవ్యాంధ్ర సాధనకు వూతమివ్వడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించనుందని చెప్పారు.మొన్న ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27కు సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను పై సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు షఘ్మగం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేత మోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు విజన్ను కొనియాడారు.రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహదం చేస్తుందని తెలిపారు.ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలవడంతోపాటు వ్యవసాయ రంగానికి వూతమివ్వనుందని చెప్పారు.బడ్జెట్ స్వరూపాన్ని పరిశీలిస్తే..2026-27 వార్షిక బడ్జెట్ రూ.3,32,205 కోట్లు కాగా ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,56,143 కోట్లు అని పేర్కొన్నారు.మూలధన వ్యయం రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు రూ.22,002 కోట్లు, కాగా..ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లు అన్నారు. ఇక బడ్జెట్ కేటాయింపు వివరాలను పరిశీలిస్తే

రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు,
విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు,
రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు,
వీబీ జీ రామ్ జీకి రూ.8,365 కోట్లు,
గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు,
పరిశ్రమలకు రూ.3,161 కోట్లు,
సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు,
స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శంగా నిలిచిందన్నారు.

## 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం నీటి భద్రత కేటాయింపుల విషయానికొస్తే

మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు,
అన్నదాత సుఖీభవ -- రూ.6,600 కోట్లు,
పోలవరం -- రూ.6,105 కోట్లు,
రాష్ట్రీయ కృషి వికాస్ యోజన -- రూ.1,927 కోట్లు,
ధరల స్థిరీకరణ నిధి - రూ.500 కోట్లు,
మత్స్యకార సేవలో -రూ.260 కోట్లు,
పంటల బీమా -- రూ.250 కోట్లు,
పి.యం కృషి యోజన -- రూ.190 కోట్లు రూపాయల కేటాయింపులు ఏపీ సీఎం చంద్రబాబు సమర్థతకు అద్దం పట్టేలా ఉన్నాయని కొనియాడారు.
సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులను పరిశీలిస్తే..
ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,
దీపం 2.0 - రూ.2,601 కోట్లు,
వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు,
స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు,
వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు,
ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు,
తల్లికి వందనం - రూ.9,668 కోట్లు,
స్త్రీ, శిశు సంక్షేమం- రూ.4,581 కోట్లు,
ఉపకార వేతనాలు - రూ.3,836 కోట్లు,
సమగ్ర శిక్ష -- రూ.2,946 కోట్లు,
ఉన్నత విద్య -- రూ.2,566 కోట్లు,
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం -- రూ.2,161 కోట్లు,
మన బడి మన భవిష్యత్ -- రూ.1,500 కోట్లు.
నైపుణ్యాభివృద్ధి -రూ.1,232 కోట్లు,
పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా -- రూ.707 కోట్లు,
సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర -- రూ.654 కోట్లు,
యువత, క్రీడలు - రూ.438 కోట్లు కెటాయింపులు.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దిక్సూచిగా నిలిచిందన్నారు.

## శాఖల వారిగా బడ్జెట్ కేటాయింపుల విషయానికొస్తే..

వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు,
పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు,
మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు,
జల వనరుల శాఖ - రూ.18, 224 కోట్లు,
పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు,
ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు,
సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు,
కార్మిక శాఖ - రూ.735 కోట్లు,
గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు.
రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు,
హోం శాఖ - రూ.9,165 కోట్ల కేటాయింపులు ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయడంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవను తెలియజేస్తోందని తెలియజేశారు.

## ఎయిడ్స్‌పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కోర్ ఎన్ హెచ్ ఓ చిత్తూరు సంస్థ సిబ్బంది పీఎం సద్దామ్, ఓ పీ లక్ష్మీ సోమవారం నగరం లోని స్థానిక తోటపాళ్యం సమీపం లోని స్మశాన కొల్ల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ, ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఏ విధంగా వైద్యం పొందాలని అంశాలపై అవగాహన కార్యక్రమంలో ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ నాయకులు నారాయణ స్థానికులు ఇతర ప్రదేశాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడ అభివృద్ధికి కృషి చేయాలని రవి నాయుడుకు వినతి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి బాలాజీ చిత్తూరు జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, క్రాంతి కుమార్ ఏపీ షాప్ ఛైర్మన్ రవి నాయుడుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బాల్ బాడ్మింటన్ క్రీడ అభివృద్ధి కొరకు శాప్ ఛైర్మన్ రవి నాయుడుని సహకరించవలసిందిగా కోరడం జరిగింది. ఇందుకుగాను రవి నాయుడు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుంది. బాల్ బాడ్మింటన్ క్రీడకు తగిన విధంగా ప్రాధాన్యత ఇచ్చే విధంగా అన్ని పరిశీలించి కల్పిస్తామని తెలియచేసారు. అందుకు ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున శాప్ ఛైర్మన్ రావినాయుడుకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## కొట్లాట కేసులో నిందితుడికి మూడు నెలల జైలుశిక్ష

**ఓజిలి,మేజర్ న్యూస్** ఓజిలి మండలంలో గతంలో జరిగిన ఒక కొట్లాట కేసులో నిందితుడికి కోర్టు శిక్ష ఖరారు చేసింది. భట్లకనుపూరు గ్రామానికి చెందిన దళవాయి వెంకటేశ్వర్లుకు మూడు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ నాయుడుపేట అదనపు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి మీనాక్షి సుందరి . సోమవారం తీర్పు వెలువరించారు.2021వ సంవత్సరంలో ఓజిలి మండల పరిధిలోని భట్లకనుపూరు గ్రామంలో జరిగిన గొడవకు సంబంధించి ఓజిలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో 33 ఏళ్ల దళవాయి వెంకటేశ్వర్లు నిందితుడిగా ఉన్నారు. అప్పటి దర్యాప్తు అధికారి, ఎస్.ఐ. శేఖర్ బాబు కేసును లోతుగా విచారించి, నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.కోర్టులో జరిగిన విచారణలో నిందితుడిపై మోపబడిన నేరం సాక్ష్యాధారాలతో సహా నిరూపితం కావడంతో, న్యాయమూర్తి నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష మరియు రూ. 1,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరస్తులకు శిక్షలు పడేలా 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థను పోలీసులు బలోపేతం చేశారు. ఈ క్రమంలోనే ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా నిరంతరం కృషి చేసిన నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు , ఓజిలి ఎస్సై శ్రీకాంత్ ,కోర్టు కానిస్టేబుల్ కె. సునీల్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సత్యవేడు పారిశ్రామిక ప్రగతికి

# ప్రతి ఒక్కరు సహకరించాలి

### టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి శివకుమార్ నాయుడు



**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి శివకుమార్ నాయుడు కోరారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికరణలో ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు గుర్తు చేశారు.ఇందులో భాగంగానే రాష్ట్ర రాజధాని అమరావతిలో భూముల సేకరణకు సంబంధించి ప్రతి ఒక్క రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యాయ సమ్మతమైన పరిహారం ఇచ్చి వారిని అన్ని విధాల ఆదు కుంటున్న విషయం తెలిసిందే నన్నారు.అదే పద్ధతిలో పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చే ప్రతి రైతుకు తప్పకుండా న్యాయం జరుగు తుందన్నారు.పరిశ్రమలు వస్తే ప్రతి కుటుంబం లోనూ ఆర్థిక ప్రగతితో పాటు భూముల విలువలు బాగా పెరిగి సమీప గ్రామాలు సమగ్ర అభివృద్ధికి అడుగులు వేసినట్లేనని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల 555వ జయంతి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం తిరుపతి తిరుమల బైపాస్ రోడ్‌లోని ప్రకాశం మున్సిపల్ పార్క్ నందు శ్రీకృష్ణదేవ రాయలు 555వ జయంతి సందర్భంగా కాపు నాడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాయలసీమ అభివృద్ధికి మూలపురుషుడు శ్రీకృష్ణదేవరాయలు అని,ఆయన పాలనలో రతనాలను రాసులుగా పోసి అమ్మేవారని చరిత్ర చెబుతోంది. అలాంటి రాయల పాలన కూటమి ప్రభుత్వం వలనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరితా నాగరాజు రాయల్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, సోమల సురేష్,డాక్టర్ కరుణానిధి,జీఎస్ ప్రసాద్,ఆర్టీసీ శ్రీధర్, చింతకాయల కృష్ణయ్య,తమ్మిశెట్టి మురళి, పసుపులేటి విజయ్ కుమార్, నరేంద్ర బెల్లంకొండ సురేష్, మధులత, సావిత్రమ్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక బడ్జెట్‌కు కార్మికుల నిరసన

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం ఉదయం కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌లో కార్మిక వర్గానికి ఆశాజనకంగా లేదని పేర్కొన్నారు. 12వ పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటి తదితరులు డిమాండ్లు కార్మికులకు చెల్లించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కార్మికుల సమస్యల పట్ల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సంఘం నాయకులు ధార కోటేశ్వరరావు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పామంజి మణి, బివి రమణయ్య, మున్సిపల్ సంఘం గూడూరు పట్టణ నాయకులు ఎన్ వెంకటరమణ, గూడూరు మణి, డి మణెమ్మ, పి పెంచలమ్మ, ఎస్ గిరి, బి పెంచలమ్మ, కె నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాలలో వరల్డ్ రేడియో డే

**గూడూరు, మేజర్‌న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ రేడియో డే నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో "రేడియో, కృత్రిమ మేధస్సు" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈసీఈ విభాగం విద్యార్థుల్లో సృజనాత్మకతను, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనను పెంపొందించేందుకు నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు విశ్వక్‌సేన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ నీరజ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ రేడియో కమ్యూనికేషన్ రంగం ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతతో కలగలసి పోతూ కొత్త మార్గాలను సృష్టిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిణామాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వక్సేన రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచంలో అన్వయించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాసరచన పోటీలు వారి ఆలోచనా శక్తిని, విశ్లేషణ సామర్థ్యాన్ని పెంచుతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.



వ్యాసరచన పోటీలో ఈసీఈ విభాగం విద్యార్థులు 97 మంది పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వక్సేన రెడ్డి , డైరెక్టర్ డాక్టర్ బి. దత్తాత్రేయ శర్మ , మేనేజ్మెంట్ సెక్రటరీ వై వినయ్ కుమార్, ఈసీఈ విభాగాధిపతి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఈవెంట్ కో ఆర్డినేటర్ యం దివ్య వాణి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఓ కొండారెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## 22న బిసి సింహ గర్జన

**–జిల్లాలోని బీసీలందరూ కదలిరండి –బిసివై నాయకుల పిలుపు**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బీసీల ఐక్యత,ఆత్మగౌరవం,అధికారం అనే నినాదంతో ఈనెల 22వ తేదీ ఆదివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సమీపంలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో "బిసి సింహ గర్జన"సభ లక్షలాది మందితో నిర్వహించనున్నట్లు బీసీవై పార్టీ నాయకులు రమణ యాదవ్, శీను యాదవ్ తెలిపారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఈ మేరకు కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ ను బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో బీసీలకు రాజ్యాధికారం దూరంగానే ఉందని వాపోయారు.అగ్రవర్ణాల పార్టీల నేతలందరూ ఇప్పటివరకు బిసి కులాలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని మండిపడ్డారు.ఈ బానిస సంకెళ్లను తెంచడానికి చేస్తున్న ప్రయత్నమే ఈ బిసి సింహ గర్జన సభ అన్నారు.కావున పార్టీలకు అతీతంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు,బహుజన కులాలకు చెందిన వారందరూ లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.సమావేశంలో వెంకటాద్రి యాదవ్,చిరంజీవి,ప్రసాద్ యాదవ్,సాయి,భాస్కర్ ముదిరాజ్, బీసీవై పార్టీ రాష్ట్ర మహిళా కో–కన్వీనర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత నృత్య కళలపై వర్క్ షాపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ లోని సంగీత నృత్య లలిత కళల విభాగంలో పీఎం ఉష యాక్టివిటీ లో భాగంగా సోమవారం వర్కషాప్ ను నిర్వహించారు. ఇందులో దేశభక్తి గీతాలను, ప్రార్థన గీతాలను భజన పాటలను నేర్పించారు. యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్, సైన్సెస్, ఫార్మసీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ నుంచి 150 మంది దాకా విద్యార్థినులు హాజరై నేర్పించిన పాటలను చక్కగా అభ్యసించారు. ఈ వర్క్ షాప్ కు డీన్, పీఎం ఉష కోఆర్డినేటర్ అయినటువంటి సి.వాణి విచ్చేసి విద్యార్థినులు పాడిన గీతాలు ఆలకించి ఇలాంటి వర్క్ షాప్స్ ను చేయడం వల్ల సంగీతం రాని విద్యార్థినులు నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. సంగీత విభాగానికి హెచ్. ఓ.డి ఆర్.ఎన్.ఎస్.శైలేశ్వరీకి డాన్స్ ఫ్యాకల్టీ హిమబిందుకి అభినందనలు తెలియజేశారు.



## నక్కలకాల్వ కండ్రిగలో అక్రమ నిర్మాణాలపై ఆందోళన

### - చోద్యం చూస్తున్న రెవెన్యూ
### - పట్టని ఇరిగేషన్ అధికారులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని నక్కల కాలువ కండ్రిగ వద్ద ముత్యాపాడు చెరువు క్యాచ్‌మెంట్ ఏరియాలో అక్రమ నిర్మాణాలపై సిపిఐ ఆద్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం ఉదయం నక్కలకాల్వ కండ్రిగ పరిధిలోని భూములను కొందరు ఆక్రమించుకుని మట్టి తోలడం కారణంగా చెరువు నీటి నిలువ సామర్థ్యం తగ్గి పోతుందని పేర్కొంటున్నారు. ఇక్కడ భూములలో ఏపిఐఐసి కేటాయింపుల పేరుతో ఇష్టారాజ్యంగా జాతీయ రహదారికి సమానంగా మట్టిని తోలడం పట్ల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిభంధనలను పాటించకుండా అక్కడ యంత్రాలతో చేస్తున్న పనుల వద్ద విలేకరుల సమావేశం




నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం నుంచి, రిజర్వు ఫారెస్ట్, పైనుంచి 10 గొలుసు కట్టు చెరువుల నుండి వర్షాకాలం వస్తున్న నీటి ప్రవాహం, వరదల సమయంలో కలుజులు పారే నీటి ప్రవాహం ముత్యాలపాడు పెద్ద చెరువు నుంచి కలుజుల ద్వార ఉప్పుటేరుకు వెళ్లి సముద్రంలోకి చేరే విషయం ప్రస్తావించారు. ఇప్పుడు జరుగుతున్న అక్రమ నిర్మాణాల కారణంగా మట్టి తరలింపు మరియు నిర్మాణాలు ప్రభుత్వ పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కడమే అని విమర్శించారు. ముత్యాలపాడు చెరువు ఎఫ్‌టిఎల్(ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధి వరదనీటి ప్రవాహం వరవ , కాలువలు మరియు వంతెనలను పరిశీలిస్తే ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి వీటిని అడ్డుకోవాలని సూచించారు. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్నా వ్యవసాయం చేసుకోవల్సింది తప్ప వాణిజ్యపరంగా మట్టి తోలి చదును చేయరాదని పేర్కొంటున్నారు. ఎపిఐఐసి అధికారులు నిభంధనలను పాటించాలి అని చెప్పి తమ భాధ్యతల నుండి తప్పించుకోవడం సరికాదని సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్ దుయ్యబట్టారు. మండల సిపిఐ కార్యదర్శి మాట్లాడుతూ వీటిని నివారించకపోతే వరి పండించే పోలాలు భారీ ముంపునకు గురవ్వడం, పలు గ్రామాల రాకపోకలు బంద్ అవ్వడం తథ్యమని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలిపాక గోపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఐ నెలబల్లి–రెట్టపల్లి శాఖ కార్యదర్శులు రఘురామయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీనిపై రాజీలేని పోరాటం చేయడానికి వెనుకాడబోమని ప్రకటించారు. ప్రజాప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు ముక్త కంఠంతో డిమాండ్ చేయడం జరిగింది.

## లిటిల్ ఏంజెల్స్‌లో "భరత్ భూషణ్ సమ్మాన్" అవార్డు సంబరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** లిటిల్ ఏంజెల్ పాఠశాలకు ఎంతో ప్రతిష్టాత్మకమైన "భరత్ భూషణ్ సమ్మాన్" అవార్డు వచ్చిన సందర్భంగా పాఠశాలలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పాఠశాలలో అవార్డు అందుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. గత వారం పాఠశాల కరస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి అవార్డును అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకున్నారు. తమ పాఠశాల అవార్డుకు ఎంపిక అవడంలో ముఖ్య భూమిక వ్యవహరించిన పాఠశాల ఎండి బుస్సారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డిని గూడూరు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పట్టణాలకు దీటుగా ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని దృక్పథంతో లిటిల్ ఏంజెల్స్ పాఠశాలను తన తండ్రి స్థాపించారని తెలిపారు. అప్పటి నుండి నేటి వరకు ఆయన అడుగు జాడలలో నడుస్తూ పాఠశాలను ఉన్నతంగా తీర్చి తీర్చిదిద్దడమే కాకుండా నేటి అధునాతన సాంకేతిక అంశాలతో విద్యను నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అందిస్తుండడం వలన దేశస్థాయిలో నేడు ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. దీనికి ముఖ్య కారణం తన తండ్రికే ఈ ఘనత దక్కుతుందని ఆయన అందుబాటులో లేని క్రమంలో తాను ఈ



అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తన తండ్రిని సన్మానం చేసి అభినందనలు తెలపడం సంతోషదాయకంగా ఉందన్నారు. తమ పాఠశాలకు ఇప్పటివరకు ఎన్నో అవార్డులు లభించిన భరత్ భూషణ్ సన్మాన అవార్డు మాత్రం ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ మరెన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పాఠశాల కైవసం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులు మరింత చదువులలో రాణించేందుకు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుధేష్ణ, ప్రిన్సిపల్ నమఃశివాయ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, దశరథరామిరెడ్డి, రేస్ వెంకటేశ్వర్లు, జివిఎస్ పవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, వివిద పాఠశాలల కరస్పండెంట్‌లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.







# ఘనంగా బృందావన్ స్కూల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరం లోని స్థానిక సంతపేట నందుగల బృందావన్ పాఠశాలలో ఆ పాఠశాల ఆవిర్భావమై 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల చైర్మన్ విజయ భాస్కర్ రావు పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ దీపారాధనతో సభను ప్రారంభించి పాఠశాల దినదినాభివృద్ధి చెందుతున్న క్రమాన్ని విద్యా ప్రమాణాలను నేటి విద్యార్థులకు అందిస్తున్న విధానాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు మా వంతుగా మేం చేస్తున్న నిర్ణయాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ నాణ్యమైన విద్యను ఇవ్వడమే మా లక్ష్యమని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు. విద్యార్థులక్ను ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తే దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడగలమని పాఠశాల చైర్మన్ తెలియపరిచారు. ఈ సందర్భంగ్గ పాఠశాల లో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం, బోధగుట్టపల్లి గ్రామంలో గ్రామస్తుల ఏకగ్రీవ నిర్ణయంతో నరసింహులుని ఊరి పెద్దమనిషిగా, ఊరు గౌడు నరసింహులు, చిన్నమునెప్పలను ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.గ్రామంలోని గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులందరూ సామూహికంగా కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించారు.గ్రామ ఐక్యతను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ హాజరై మాట్లాడారు. గ్రామంలో ఐక్యత, పరస్పర సహకారం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు.



ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నగరుచిన్నప్ప, గణేష్, మునికదిరప్ప, వెంకటప్ప, వి.వెంకటప్ప,రామప్ప, నల్లస్వామి, శ్రీనివాసులు వెంకటేసు, కదిరప్ప,తిమ్మరాజు, సుందర్, శంకర్, నరసింహులు, మునిబాబు,నాగరాజు,కదిరివేలు, నాగార్జున, సింగారవేలన్, వెంకటాచలం,సురేష్, గోవిందరాజులు, ఎన్.సురేష్, రాజేష్,శ్యాంప్రకాష్, పవన్, ఈశ్వర్, లక్ష్మీపతి, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామివారి ఆలయంలో

# విమాన జీర్ణోద్ధరణ అష్టబంధన మహాసంప్రోక్షణ

## – 17 నుండి 22వ తేదీ వరకు

**నాగలాపురం, మేజర్ న్యూస్:**

నాగలాపురం శ్రీ వేదవల్లీ సమేత వేదనారాయణస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 22వ తేదీ వరకు విమాన జీర్ణోద్ధరణ అష్టబంధన మహాసంప్రోక్షణ జరుగనుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 17న సాయంత్రం 5.30 గంటలకు ఆచార్య ఋత్విక్ వరణం, పుణ్యాహం మృత్సంగ్రహణం, అంకురార్పణం జరుగునుంది.ఫిబ్రవరి 18న ఉదయం అష్ట బంధన సమర్పణ, సాయంత్రం పుణ్యాహం, పంచాగ్ని ప్రతిష్ఠ, కుంభ వాహనం, ఆరాధన, హోమం, పూర్ణాహుతి, ఫిబ్రవరి 19న పంచ గవ్యాధివాసం, నవ కలశ స్నపనం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 20న ఉదయం క్షీరాబ్ధివాసం, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఫిబ్రవరి 21న ఉదయం జలాధివాసం, సాయంత్రం మహా శాంతి తిరుమంజనం జరగనుంది. ఫిబ్రవరి 22న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విమాన రాజగోపుర సంప్రోక్షణం, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు గర్భాలయ మూలవర్ల మహా సంప్రోక్షణ నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు.

## వైభవంగా కురుభ జాతర..

# తలమీద కొబ్బరి కాయలు కొట్టించుకున్న భక్తులు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని టి. సదుమూరు పంచాయతీ, హెచ్ కోటాలు గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ హనుమంత రాయ స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి, కుంధానిలక్కమ్మ , బీరేశ్వర స్వామి, కురుబ దేవరలకు ప్రతి సంవత్సరం తలపైన టెంకాయలు కొట్టుకొని పండుగను అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండలం పార్టీ అధ్యక్షులు ఎం రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కడ మెంబర్ రామచంద్ర ,కనకరాజు, మండల యూత్ ప్రెసిడెంట్, మోహన్ యూనిట్ ఇంచార్జి, విభూషణ్, కో యూనిట్, లీలా వెంకటేష్, కృష్ణమూర్తి రమేష్, ధాము తదితరులు పాల్గొన్నారు.



# టాటా వారి నూతన కార్లు ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టాటా మోటార్స్ సంస్థ ఆధునిక టెక్నాలజీతో సరికొత్త మోడల్స్ రూపొందించిన సియర్రా, ఎక్స్ ప్రెస్, పంచ్ ఫెసిలిఫ్ట్ కార్లను సోమవారం తనపల్లి రోడ్డు లోని విజయభారతి టాటా మోటార్స్ షోరూంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆర్టీఓ కుర్రపాటి మురళీమోహన్ హాజరై టాటా మోటార్స్ కొత్త మోడల్స్ కార్లను మార్రెట్లోకి విడుదల చేశారు. ముందుగా ఎమ్మెల్యే పులివర్తి నాని కొనుగోలు చేసిన వాహనాన్ని టాటా సియారా కరుని రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టాటా సంస్థ నూతన ఉత్పాదనలు మార్కెట్లోకి తీసుకొచ్చి ప్రజల ఆదరాభిమానాలను చురగొందన్నారు. టాటా సంస్థ కారు ఒక సంఘటనలో తన ప్రాణాన్ని కాపాడిందని గుర్తు చేశారు. ఆర్టీవో మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు వాహనాన్ని నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని, వేగం కన్నా ప్రాణం మిన్నఅని ఆ దశగా టాటా సంస్థ ప్రజలను దృష్టిలో ఉంచుకొని నూతన ఉత్పాదనలు విడుదల చేయడం అభినందనీయమన్నారు. విజయభారతి ఆటోమొబైల్స్ ఎండి వెంకట్రామన్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రతి కుటుంబానికి కార్లు ఎంతో అవసరమో అందుకు తగ్గట్టుగా నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని టాటా సియర్రా, ఎక్స్ప్రెస్, పంచ్ ఫెసిలిఫ్ట్ నూతన మోడల్ కార్లను మార్కెట్లోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. టాటా సియారా న్యూజనరేషన్ ఆధునిక ఫీచర్లతో రూపొందించబడిందని ఇందులో పెట్రోల్ 11.49 లక్షల నుంచి, డీజిల్ 12.99 లక్షల ధర నుంచి ప్రారంభమవుతుందని ఫైవ్ స్టార్ సేఫ్టీ రేటింగ్ తో మార్కెట్లోకి విడుదల చేసామన్నారు. టాటా ఎక్స్ ప్రెస్ పెట్రోలు సిఎన్జి వేరియంట్లతో తీసుకొచ్చామని, ఈ కొత్త మోడల్ క్యాబ్ యజమానులు లక్ష్యంగా చేసుకుని విడుదల చేయడం జరిగిందన్నారు. పెట్రోల్ వేరియంటు 5.59 లక్షలు ఎక్స్ షోరూం ధర నిర్ణయించామని, సీఎన్జీ వేరియంటు 6.59 లక్షలు ఆన్ రోడ్డు ధర నిర్ణయించినట్లు తెలిపారు. టాటా పంచు ఎక్స్ 5.59 లక్షల నుంచి ఫైవ్ స్టార్ సేఫ్టీ రైటింగ్తో విడుదల చేశామని, సిఎన్జి ఏయంటిలో మొదటి వాహనం మార్కెట్లోకి అందుబాటులో తీసుకొచ్చామని, ఇందులో ట్విన్ సిలిండర్ టెక్నాలజీ నాలుగు కొత్తవేరంట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయ భారతీయ ఆటోమొబైల్స్ జనరల్ మేనేజర్ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ భాను ప్రకాష్ రేణిగుంట సేల్స్ మేనేజర్ శ్రీనివాసులు ఎక్స్ఛేంజ్ మేనేజర్ భాస్కర్, సిబ్బంది, అన్ని బ్యాంకుల మేనేజర్లు, విజయ భారతి సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి తోటలో అగ్ని ప్రమాదం

**పుంగనూరు మేజర్ న్యూస్:** పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలోని రామసముద్రం మండలం, మినికి గ్రామం వద్ద సలీం భాష ,నజీర్ భాష, లకు చెందిన మామిడి తోటలో సోమవారం కంచ అగ్ని ప్రమాదానికి గురైందని సమాచారం రావడంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశామని, అగ్నిప్రమాదంలో సుమారు 5000 రూపాయలు వరకు నష్టం ఉంటుందని ఫైర్ ఆఫీసు సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

